


EVENING EDITION
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
బుధవారం
12-03-2025
పేజీలు: 02



## గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా
# గవర్నర్ ప్రసంగం

### కేటీఆర్ విమర్శలు



గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 15నెలల పేలవమైన, అట్టర్‌ఫ్లాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునేవిధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్ధాలు చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం ఆందోళనలో ఉంది' కేటీఆర్ తెలిపారు.

**గవర్నర్ స్థాయిని ప్రభుత్వం దిగజార్చింది..**

'రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందేమోననని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి తెచ్చుకున్నాం. ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్ మండిపడ్డారు.

**గవర్నర్‌కే అవమానం..**

కేసీఆర్‌హయాంలో ఉన్నరైతుబంధును సైతంకనీసంఅమలుచేసే పరిస్థితిలేకఆగమాగమైపోతుంటే..రైతుబంధుమొత్తంఅందింది..అది మాత్రమేకాకుండారైతుకూలీలకుసహాయంచేస్తున్నామనిగవర్నర్ నోటివెంటఅబద్ధాలుచెప్పించడమంటేగవర్నర్‌కుకూడాఅవమానం.



## రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి

రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయిఏపీ అసెంబ్లీ సమావేశాలు ఇవాళ (బుధవారం) ప్రారంభం అయ్యాయి. సభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. క్వశ్చన్ అవర్‌లో ఎమ్మెల్యేలు అడిగిన వివిధ అంశాలపై పలువురు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. అసెంబ్లీ క్వశ్చన్ అవర్‌లో రెవెన్యూ సమస్యలు, భూ కబ్జాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారనే అంశంపై సభ్యులు ప్రశ్నలు అడిగారు. మంత్రి అనగాని సత్య ప్రసాద్ సమాధానం ఇచ్చారు. ఏపీ ప్రాంతాల్లో భూముల సర్వే జరుగుతుందో వివరించారు. భూ హక్కులు ఉన్న యజమానికి న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగానే ఉన్నాయని తెలిపారు. 2లక్షలకు పైగా అర్జీలు భూ వివాదాలపైనే వచ్చాయని అన్నారు. సమగ్ర భూ సర్వే జరుగుతుందని తెలిపారు. గత వైసీపీప్రభుత్వం భూ సర్వేను అవినీతి మాయంగా మార్చిందని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం భూ సర్వే పేరుతో మంచి నిర్ణయం తీసుకుందని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు.



## సాగునీరు అందించాలని మంత్రికి వినతి

వారబందీని సడలించి సాగర్ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోని అఖిల పక్ష రైతుసంఘం ఆధ్వర్యంలో వైరాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు నాయకులు మాట్లాడుతూ. జిల్లాలో 80 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు చేసిన రైతులు కనీస మద్దతు ధర తీవ్రంగా నష్టపోయారని, ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటుకు చొరవ చూపి, మిర్చి క్వింటాకు రూ. 25 వేల మద్దతు ధర ప్రకటించాలన్నారు.



## 'జాట్' ప్రమోషన్స్ షురూ..!

టాలీవుడ్ దర్శకుడు గోపీచంద్ మలినేని డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న బాలీవుడ్ మూవీ 'జాట్' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ యాక్షన్ హీరో సన్నీ డియోల్ నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది. ఇక ఈ సినిమాను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు చిత్ర యూనిట్. ఈ సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్‌ను చిత్ర యూనిట్ తాజాగా స్టార్ట్ చేసింది. ప్రముఖ సింగింగ్ షో ఇండియన్ ఐడల్‌లో హోలీ రోజున జరిగే ప్రత్యేక ఎపిసోడ్ కోసం చిత్ర యూనిట్ తాజాగా ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఈ ఎపిసోడ్‌లో సన్నీ డియోల్‌తో పాటు రణ్‌దీప్ హుడా, వినీత్ కుమార్ కూడా పాల్గొన్నారు.



## భార్య ఉషతో కలిసి..
## త్వరలో భారత పర్యటనకు జేడీ వాన్స్

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అతి త్వరలో భారత పర్యటనకు విచ్చేయనున్నట్లు తెలుస్తోంది. భార్య ఉష చిలుకూరితో కలిసి ఈ నెలాఖరు లేదా వచ్చే నెల ఆరంభంలో భారత్‌కు రానున్నారట. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. ఉపాధ్యక్ష బాధ్యతలు అందుకున్న తర్వాత వాన్స్ చేపడుతున్న రెండో విదేశీ పర్యటన ఇదే కానుంది. గత నెల ఆయన ఫ్రాన్స్, జర్మనీ దేశాలకు వెళ్లారు. తెలుగు మూలాలున్న ఉష సెకండ్ లేడీ హోదాలో తన పూర్వీకుల దేశానికి రానుండటం ఇదే తొలిసారి. ఉష చిలుకూరి అమెరికాలో పుట్టిన తెలుగమ్మాయి అన్న సంగతి తెలిసిందే. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1980ల్లోనే అమెరికా వలసవెళ్లారు. కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో ఉషా చిలుకూరి పుట్టి పెరిగారు. యేల్ యూనివర్సిటీ నుంచి చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీ పొందారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ పూర్తి చేశారు.



## చిత్తూరు కాల్పుల ఘటనలో ట్విస్ట్

చిత్తూరులో కాల్పుల ఘటనలో కీలక మలుపు చోటు చేసుకుంది. ఓ ప్రముఖ వ్యాపారి ఇంట్లో మరో ప్రముఖ వ్యాపారి దోపిడీకి పన్నాగం పన్నినట్లు పోలీసులు గుర్తించారు. చిత్తూరులోని గాంధీరోడ్డులో ఉదయం కాల్పులు కలకలం సృష్టించాయి. లక్ష్మి సినిమా హాల్ సమీపంలో ఉన్న పుష్ప కిడ్స్ వరల్డ్ యజమాని చంద్రశేఖర్ ఇంట్లోకి దొంగల ముఠా చొరబడింది. రెండు తుపాకులతో వారు గాల్లోకి కాల్పులు జరిపారు. యజమాని అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడికి చేరుకుని ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. తుపాకులు, బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో యజమాని చంద్రశేఖర్‌కు గాయాలయ్యాయి. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. చంద్రశేఖర్ ఇంట్లో దోపిడీకి ఎస్ఎల్‌వీ ఫర్నీచర్ యజమాని ముఠాను ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. కర్ణాటక, ఉత్తారాదికి చెందిన దుండగులు ఈ ముఠాలో సభ్యులుగా ఉన్నారు.



## మిస్ వరల్డ్‌కు కలిసిరాని అదృష్టం

సినీరంగంలో ఇప్పుడిప్పుడే కథానాయికగా గుర్తింపు తెచ్చుకుంటుంది ఈ హీరోయిన్. సాధారణంగా మిస్ వరల్డ్ కిరీటం గెలిచిన తర్వాత చాలా మంది అమ్మాయిలు ఇండస్ట్రీలో సత్తా చాటారు. ఐశ్వర్య రాయ్, ప్రియాంక చోప్రా, లారా దత్, సుష్మితా సేన్ ఇలా ఎంతోమంది సినీ పరిశ్రమలో తమదైన ముద్ర వేశారు. వరుస సినిమా ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సొంతం చేసుకున్నారు. కానీ ఇప్పుడు మనం మాట్లాడుకోబోయే అమ్మాయి మాత్రం డిఫరెంట్. మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకుంది.. కానీ ఇండస్ట్రీలో సరైన క్రేజ్ మాత్రం అందుకోలేకపోతుంది. ఇప్పటివరకు 5 సినిమాల్లో నటించింది.

## ఇండస్ట్రీకి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుంటా : కిరణ్ అబ్బవరం



యువ కథనాయకుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం దిల్‌రుబా (Dilruba). ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ కథానాయికగా నటిస్తుండగా.. మార్చి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ వేడుకలో కిరణ్ మాట్లాడుతూ.. ఇండస్ట్రీకి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుంటానని తెలిపాడు. హైదరాబాద్‌లోని కృష్ణ నగర్‌కి నేను వచ్చినప్పుడు నాతో పాటు 50 మంది ఉండేవాళ్లం. అందరం కలిసి పనిచేయాలని చెప్పి బావార్చి దగ్గర కలిసేవాళ్లం. స్టోరీలు చెప్పుకునేవాళ్లం. అయితే రోజురోజుకి మా సంఖ్య తగ్గి 50 నుంచి 10కి పడిపోయింది. ఇప్పడయితే ఇద్దరు ముగ్గురు కూడా కనిపించట్లేదు. దీనికి కారణం ఏంటి అంటే అవకాశలు రావడం. అవకాశం వచ్చిన వాళ్లు ఇక్కడనే సెటిల్ అవుతారు. కానీ అవకాశలు రాకుండా అలానే మిగిలిపోయిన వాళ్లు ఇంటికివెళ్లిపోతున్నారు.

## డ్రిప్ ఇరిగేషన్‌పై ప్రభుత్వం దృష్టి పెట్టింది



అసెంబ్లీ క్వశ్చన్ అవర్‌లో ఆయిల్ పామ్ సాగుపై చర్చ జరిగింది. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానాలు చెప్పారు. ఆయిల్ పామ్ సాగుపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు వల్ల లాభాలు కూడా వస్తాయని తెలిపారు. దీంతో పాటు డ్రిప్ ఇరిగేషన్‌పై కూడా దృష్టి పెట్టామని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

# ఎక్స్‌ప్రెస్ ట్రైన్ హైజాక్..
# రైలులో 400 మంది ప్రయాణికులు



పాకిస్తాన్‌లో వేర్పాటువాదం తీవ్ర రూపం దాల్చింది. ఈ క్రమంలోనే వందల మంది ప్రయాణిస్తున్న రైలును.. వేర్పాటువాదులు హైజాక్ చేశారు. 400 మందికిపైగా ప్రయాణికులు, 9 బోగీలతో ప్రయాణిస్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను వేర్పాటువాదులు పూర్తిగా తమ కంట్రోల్‌లోకి తీసుకున్నారు. బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని క్వెట్టా నగరం నుంచి ఖైబర్ ఫక్తుంఖ్వా ప్రావిన్స్‌లోని పెషావర్ నగరానికి వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను హైజాక్ చేయడం ఇప్పుడు ఆ దేశంలో సంచలనంగా మారింది. బలూచిస్తాన్‌ను ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయాలని గత కొంత కాలంగా డిమాండ్ చేస్తున్న బలోచ్ లిబరేషన్ ఆర్మీ.. ఈ ట్రైన్ హైజాక్‌కు పాల్పడింది. అయితే ఈ జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును హైజాక్ చేసినట్లు స్వయంగా బలోచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. తాము జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను తమ అధీనంలోకి తీసుకున్నామని.. అందులో ఉన్న ప్రయాణికులను బంధీలుగా చేసుకున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. అయితే ఈ ఘటనలో ఆరుగురు పాకిస్తాన్ సైనికులు మృతి చెందినట్లు పాక్ మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలుపై బలోచ్ లిబరేషన్ ఆర్మీ కాల్పులు జరిపి.. అదుపులోకి తీసుకున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. మరోవైపు.. ఈ సందర్భంగా బలోచ్ లిబరేషన్ ఆర్మీ అధికార ప్రతినిధి జీయాంద్ బలోచ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమకు వ్యతిరేకంగా పాకిస్తాన్ దళాలు ఏదైనా చర్యకు పాల్పడితే.. రైలులో ఉన్న ప్రయాణికులు అందర్నీ చంపేస్తామని హెచ్చరించారు. ఇక రైలును హైజాక్ చేసేందుకు.. రైలు పట్టాలను బాంబులతో పేల్చి వేసిన బలోచ్ లిబరేషన్ ఆర్మీ సైనికులు.. జాఫర్ ఎక్స్‌ప్రెస్ అందులోకి వెళ్లి హైజాక్ చేశారు. బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని బోలాన్ జిల్లా ముష్కాఫ్ ప్రాంతంలో ఈ ట్రైన్ హైజాక్ జరగ్గా.. భద్రతా బలగాలు అక్కడికి చేరుకున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ ఘటనతో బలూచిస్తాన్ ప్రభుత్వం అలర్ట్ అయి ఎమర్జెన్సీ విధించింది. ఈ సమస్యను పరిష్కరించడానికి అన్ని సంస్థలను సమీకరించినట్లు ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రిండ్ తెలిపారు. బలూచిస్తాన్‌లోని ఖనిజ సంపదపై చైనా కన్నేయడంతో దాన్ని అడ్డుకునేందుకు బలూచిస్తాన్‌లోని వేర్పాటువాద సంస్థలు గత కొన్ని దశాబ్దాలుగా పాకిస్తాన్ ప్రభుత్వం, సైన్యానికి వ్యతిరేకంగా దాడులు చేస్తూనే ఉన్నారు. ఇక ఆ రెబల్ గ్రూప్స్ అన్నింటిలో ఈ బలోచ్ లిబరేషన్ ఆర్మీ అతిపెద్దది కాగా.. కొన్ని దశాబ్దాలుగా పాకిస్తాన్ ప్రభుత్వంతో పోరాటం చేస్తోంది. బలూచిస్తాన్‌లోని గ్యాస్, ఖనిజ వనరులను అన్యాయంగా దోపిడీ చేస్తున్నారని బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఆరోపిస్తోంది. మరోవైపు.. బలూచిస్తాన్ ప్రావిన్స్ పాకిస్థాన్‌లోని అన్ని ప్రావిన్సుల కంటే పెద్దది. పాకిస్తాన్ దేశ మొత్తం విస్తీర్ణంలో ఒక్క బలూచిస్తాన్ ప్రావిన్స్ 44 శాతం ఉంటుంది. అయితే ఈ బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోనే అతి తక్కువ మంది జనాభా నివసిస్తుంటారు. ప్రపంచంలోనే అతిపెద్ద లోతైన సముద్ర ఓడరేవు అయిన గ్వాదర్ పోర్టు ఈ బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోనే ఉంది. ఈ గ్వాదర్ పోర్టు.. స్థానిక, అంతర్జాతీయ వ్యాపారానికి పాకిస్తాన్‌కు వ్యూహాత్మకంగా ఎంతో కీలకంగా ఉంటుంది.



## ‘గద్దర్’ అవార్డులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ‘గద్దర్’ తెలంగాణ ఫిల్మ్ అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ అవార్డుల ప్రక్రియ కోసం విధి విధానాలను ఖరారు చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గతంలో ఇవ్వని నంది పురస్కారాల స్థానంలో ఇక ప్రతియేటా గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ పేరిట పురస్కారాలు ఇవ్వనున్నారు. మార్చి 13 నుంచి ఈ అవార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రభుత్వం పేర్కొంది. అయితే, ఈసారి పురస్కారాల ప్రదానోత్సవం ఉగాదికి కొంచెం అటు ఇటు కావచ్చని.. వచ్చే ఏడాది నుంచి ఉగాది రోజునే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2013 నుంచి గత ప్రభుత్వం సినిమా అవార్డులు ఇవ్వనందున వాటిని కూడా పరిగణనలోకి తీసుకుని ఒక్కో ఏడాదికి ఒక్కో ఉత్తమ చిత్రానికి పురస్కారం ఇవ్వనున్నారు. 2024వ సంవత్సరానికి నటీనటులు సాంకేతిక నిపుణుల వ్యక్తిగత అవార్డులతో పాటు ఉత్తమ ఫీచర్ ఫిల్మ్, బాలల చిత్రం, జాతీయ సమైక్యత చిత్రం, పర్యావరణం, చారిత్రక సంపద తదితర విభాగాల సినిమాలకు గద్దర్ అవార్డులు ఇవ్వనున్నారు. అలాగే యువ ప్రతిభను ప్రోత్సహించేందుకు తొలి ఫీచర్ ఫిల్మ్, సోషల్ ఎఫెక్ట్ ఫిల్మ్, డాక్యుమెంటరీ ఫిల్మ్, షార్ట్ ఫిల్మ్, యానిమేషన్ ఫిల్మ్ విభాగాల్లోను పురస్కారాలు నగదు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు. తెలుగు సినిమా పై పుస్తకాలు, విశ్లేషణాత్మక వ్యాసాలు రాసే ఫిల్మ్ జర్నలిస్టులకు కూడా అవార్డులు ఇస్తామని తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు.

## జీఎస్టీ అధికారి ఆత్మహత్య

దేశంలో గత కొన్ని రోజులుగా పని ఒత్తిడి తట్టుకోలేక ప్రాణాలు తీసుకుంటున్న ఉద్యోగుల సంఖ్య పెరుగుతుండటం ఇప్పుడు తీవ్ర సంచలనం రేపుతోంది. అయితే ప్రైవేటు కంపెనీల్లో ఉండే పని ఒత్తిడి తట్టుకోలేక.. కొందరు ఉద్యోగులు బలవన్మరణాలకు పాల్పడుతుండటం తీవ్ర విమర్శలకు కారణం అవుతోంది. అయితే ప్రైవేటులోనే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఇలాంటి వర్క్ ప్రెజర్ కారణంగా ప్రాణాలు తీసుకుంటున్నట్లు వార్తలు రావడం మరింత దుమారం రేపుతోంది. ఇటీవలె భారత విదేశాంగ శాఖకు చెందిన ఓ అధికారి ఇటీవల అనుమానాస్పద స్థితిలో బలవన్మరణానికి పాల్పడగా.. తాజాగా వస్తు సేవల పన్ను-జీఎస్టీలో పనిచేసే ఒక అధికారి ప్రాణాలు తీసుకోవడం తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ఉత్తర్‌ప్రదేశ్ నోయిడాకు చెందిన 59 ఏళ్ల సంజయ్ సింగ్.. ఘజియాబాద్‌లో జీఎస్టీ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం రోజున సంజయ్ సింగ్ బలవన్మరణానికి పాల్పడ్డారు. నోయిడాలో తాను ఉంటున్న అపార్ట్‌మెంట్‌లోని 14వ ఫ్లోర్ నుంచి కిందికి దూకారు. ఈ ఘటనలో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. అయితే ఈ ఘటనతో అక్కడికి చేరుకున్న పోలీసులు.. విచారణ జరిపి కీలక విషయాలు వెల్లడించారు. సంజయ్ సింగ్‌కు క్యాన్సర్ మహమ్మారి ఉందని.. గత 5 ఏళ్లుగా ఆ వ్యాధితో ఆయన బాధపడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే క్యాన్సర్ కారణంగా మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురయ్యారని.. ఆ బాధలోనే ఆత్మహత్య చేసుకోవాలని భావించి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## ఆరు నెలల తర్వాత అసెంబ్లీలో అడుగుపెట్టిన కేసీఆర్



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్, ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి హాజరయ్యారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా బుధవారం ఉదయం కేసీఆర్ అసెంబ్లీకి చేరుకున్నారు. ఆరు నెలల తర్వాత అసెంబ్లీకి వచ్చిన తమ అధినేతకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆయనకు అసెంబ్లీ గేటు వద్ద స్వాగతం పలికారు. పార్టీ ఎమ్మెల్యేలు వెంటరాగా కేసీఆర్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సమావేశమై సభలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ ఎమ్మెల్యేలకు మాజీ సీఎం కేసీఆర్ పలు సూచనలు చేసినట్లు తెలుస్తోంది. సభలో అనుసరించాల్సిన పద్ధతిపై దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.

## నడుము అందాలతో ఉక్కిరి బిక్కిరి చేస్తున్న జాన్వీ కపూర్



జాన్వీ కపూర్ తన తొలి తెలుగు చిత్రం దేవర ద్వారా టాలీవుడ్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఇక జాన్వీ కపూర్ ప్రస్తుతం.. రాంచరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో హీరోయిన్ గా నటిస్తుంది. ఈమె సోషల్ మీడియాలో నిత్యం గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ వార్తల్లో నిలుస్తోంది. తాజాగా ఈమె నడుము అందాలు చూపిస్తూ చేసిన గ్లామర్ ఫోటో షూట్ హాట్ టాపిక్ అయ్యింది.



## అసెంబ్లీ సెక్రటరీపై మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్

తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీపై మంత్రి పొన్నం ప్రభాకర్ అసహనం వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు కొత్త పాస్‌లు ఇవ్వకుండా.. ఇంకా పాత పాస్‌లతోనే అనుమతించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల కవరేజీకి వచ్చిన పలువురు జర్నలిస్టుల అసెంబ్లీ పాస్‌లను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. వారి దగ్గర పాత పాస్‌లే ఉండటం ఆయన గమనించారు. దీంతో ఈ విషయంపై అసెంబ్లీ సెక్రటరీ మీద పొన్నం ప్రభాకర్ అసహనం వ్యక్తం చేశారు. ఇంకా పాత కార్డులనే కొనసాగించడమేంటని ప్రశ్నించారు. కొత్త పాస్‌లు ఇంకెప్పుడు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. సంక్షేమం, సామాజిక న్యాయానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అభివృద్ధి, ప్రగతి వైపు అడుగులు పడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతులకు రూ.25వేల కోట్ల రుణమాఫీ చేశామని తెలిపారు.వరి రైతులకు పంట బోనస్ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇది తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. అయితే గవర్నర్ ప్రసంగంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రసంగంలో అన్ని అబద్ధాలు ఉన్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ సభ్యుల నిరసనల మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు. అనంతరం అసెంబ్లీ రేపటికి వాయిదా పడింది.

## CID విచారణకు హాజరైన విజయసాయి రెడ్డి



విజయవాడలోని సీఐడీ కార్యాలయంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి విచారణకు హాజరయ్యారు. కాకినాడ పోర్ట్ వ్యవహారంలో విచారణకు హాజరుకావాలని ఆయనకు సీఐడీ నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. అక్రమంగా పోర్ట్ వాటాలు బదిలీ చేయించుకున్నారని విజయసాయిరెడ్డిపై కేవీ రావు సీఐడీకి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు కావడంతో సీఐడీ విచారణకు సిద్ధమైంది. సీఐడీ కార్యాలయంలోకి విజయసాయి రెడ్డి మినహా ఇంకా ఎవరినీ అధికారులు లోపలకు అనుమతించలేదు. న్యాయవాదులకు కూడా అనుమతి లేదన్నారు. విజయసాయి రెడ్డి చెప్పే సమాధానాలపై వైసీపీ కీలక నేతల గుట్టు రట్టు అయ్యే అవకాశం ఉంది. విచారణలో ఏం చెబుతారోననే వైసీపీ నేతల్లో ఉత్కంఠ నెలకొంది. కాగా ఇటీవల వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయి రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కాకినాడ సీపోర్టు ప్రైవేటు లిమిటెడ్ అధిపతి కేవీ రావు ను బెదిరించి అక్రమంగా వాటాలను తీసుకున్న కేసులో విజయసాయిపై కేసు (Case) నమోదైంది.కేవీ రావు ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన సీఐడీ.. వైసీపీ నేత సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డితో పాటు విజయసాయిపైనా కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా విక్రాంత్ రెడ్డి, విజయసాయిరెడ్డిని ఏ-2గా, శరత్‌చంద్రారెడ్డి ఏ3గా ఉన్నారు. ఈ కేసులో ఈడీ కూడా కొన్నాళ్ల కిందట విజయసాయిని విచారించిన విషయం విదితమే.

## సైబర్ నేరగాళ్ల నయా ప్లాన్ బట్టబయలు

మీ ఇంట్లో పనికిరాని పాత మొబైల్‌ను ఇస్తే ప్లాస్టిక్ వస్తువులు ఇస్తామని మీ ఊళ్లో తిరుగుతున్నారా? ప్లాస్టిక్ వస్తువులకు ఆశపడితే ఇబ్బందుల్లో పడే ప్రమాదం ఉంది.ఇలాగే ఆటోలో వీధి వీధి తిరుగుతూ పాత మొబైల్స్‌ను సేకరించి సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఓ ముఠా గుట్టు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రట్టయ్యింది. ఆరుగురు నిందితులతో కూడిన బిహార్ ముఠాను ఆదిలాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఆ వివరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మీడియాకు తెలిపారు.పాత, పనికిరాని మొబైల్స్‌ను ఇస్తే ప్లాస్టిక్ వస్తువులను ఇస్తామని బిహార్‌కు చెందిన ముఠా సభ్యులు గ్రామాలు, పట్టణాల్లో తిరుగుతారు.ఊరూరు తిరిగి పాత ఫోన్లను సేకరిస్తారు. అనంతరం ఫేక్ ఐడీ కార్డులతో తీసుకున్న సిమ్ కార్డులను అందులో వేసి, వాటితో సైబర్ నేరాలకు పాల్పడుతుంటారు. ఆ ఫోన్ నంబర్లతో అమాయక ప్రజలకు ఫోన్ చేసి, బ్యాంకు అధికారులమని నమ్మించి డబ్బులు కాజేస్తుంటారు. ఈ ముఠా గురించి తెలుసుకున్న ఆదిలాబాద్ పోలీసులు వారిని అదుపులోకి తీసకున్నారు. ఆరుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసి, వారి దగ్గర నుంచి 2015 పాత మొబైల్స్, 105 సిమ్ కార్డులు, 5 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాలోని సభ్యులు ఇప్పటికే రాష్ట్రంలోని 12 వేల మొబైల్స్‌ను సేకరించి, వివిధ సైబర్ నేరాలకు పాల్పడినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.

